# మాల్దీవ్స్ లో పార్లమెంటరీ ఎన్నికలు

మార్చ్ 12, 2014

ముందు చెప్పిన విధముగా 22 మార్చ్ న పార్లమెంటరీ ఎన్నికలు జరుపుతామని మాల్దీవ్స్ ప్రభుత్వము ఇచ్చిన హామీని మేము స్వాగతిస్తున్నాము.

మాల్దీవ్స్ లో ప్రజాస్వామ్య ప్రక్రియ మరియు సంస్థలు బలపడటానికి భారత్ నిరంతరము మద్దతు ఇచ్చింది. ఈ సందర్భములో, మాల్దీవ్స్ ఎలెక్షన్ కమిషన్ చైర్ పర్సన్ ను మరియు డిప్యూటీ చైర్ పర్సన్ ను వారి పదవుల నుండి తీసి వేయడాన్ని మరియు చైర్ పర్సన్ యొక్క జైలు శిక్షను ఆపడాన్ని భారత ప్రభుత్వము గమనించింది.

మాల్దీవ్స్ కు పక్క దేశముగా మరియు దగ్గరి స్నేహితునిగా, మాల్దీవ్స్ లోని అన్నీ సంస్థలను మరియు రాజకీయ పార్టీలను మాల్దీవ్స్ రాజ్యాంగమును మరియు చట్టాన్ని గౌరవించవలసినదిగా మేము అర్థిస్తున్నాము. ఎలెక్షన్ కమిషన్ యొక్క స్వేచ్ఛను రక్షించి, బలపరచి ఇంకా రాబోయే పార్లమెంటరీ ఎన్నికలు మాల్దీవ్స్ ప్రజల ప్రజాస్వామ్య ఆశలకు అనుగుణముగా స్వేచ్ఛాపూరిత, సుహృద్భావ మరియు నమ్మకమైన వాతావరణములో జరగాలని మా ఆకాంక్ష.

న్యూ ఢిల్లీ

మార్చ్ 12, 2014